# మాకు మేమే సాటి

## శుభమస్తు ఆర్యవైశ్య మ్యారేజ్ లింక్స్

ఆర్యవైశ్యులకు సంబంధించి పెళ్ళిళ్ళు కుదర్చడంలో శుభమస్తు మ్యారేజ్‌లింక్స్‌ది ప్రత్యేక తరహా. వ్యక్తిగత శ్రద్ధతో వధూవరులను కలపడమేకాక పెళ్ళికి అవసరమయిన ఏర్పాట్లను వారు సమకూరుస్తున్నారు. నలుగురు అన్నదమ్ములు నిర్వహిస్తున్న ఈ మ్యారేజ్‌లింక్స్ అనతికాలం లోనే అందరి మన్ననలను చూరగొన్నది. ముఖ్యంగా ఆర్యవైశ్యులకు వీరు చేస్తున్న సేవ అభినందనీయం. విజయమార్గంలో నడుస్తున్న శుభమస్తు మ్యారేజ్‌లింక్ తమ అనుభవాల్ని 'శ్రీరస్తు' పక్షపత్రికతో పంచుకొంది. ఈ సందర్భంగా మ్యారేజ్‌లింక్ నిర్వాహకు లలో ఒకరైన టి.రమేష్ తమ అనుభవాల్ని వెలిబుచ్చారు.

- శుభమస్తు ఆర్యవైశ్య మ్యారేజ్‌లింక్స్ ఎప్పుడు ప్రారంభించారు?
- 1996వ సంవత్సరంలో మేము ఈ రంగంలోకి వచ్చాము. మొదట మా మ్యారేజ్‌లింక్స్‌ను నిజామాబాద్‌లో ప్రారంభించాము. 1999వ సంవత్సరంలో హైదరాబాద్‌లో కూడా మ్యారేజ్ లింక్స్‌ను ప్రారంభించి, విజయవంతంగా నడుపుతున్నాము.
- ఆర్య వైశ్యులకు ఎలాంటి సేవలు అందిస్తున్నారు?
- నిస్వార్థంగా సేవలు అందిస్తున్నాం. నామమాత్రపు ఫీజు వసూలుచేస్తున్నాము. మా దగ్గర పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకొన్నవారికి, సంబంధాల్ని కుదర్చడంలో సంపూర్ణ బాధ్యత తీసుకొని సంబంధాల్ని వెతికి పెడుతున్నాము. తద్వారా వాళ్ళలో శుభమస్తు మ్యారేజ్‌లింక్స్‌పై ప్రత్యేక అభిమానం కలిగేలా సేవలు అందిస్తున్నాం. వారి ఆదరాభిమానాలే మాకెంతో ప్రోత్సాహకరంగా వుంటుంది.
- ఇప్పటి వరకు ఎన్ని వివాహాలు కుదిర్చారు?
- ఇప్పటి వరకు వెయ్యి పెళ్ళిళ్ళకు పైగా కుదిర్చాము. ప్రతి సంవత్సరము సుమారు వంద పెళ్ళిళ్ళు చేసుంటాము.
- ఆర్యవైశ్యులకేకాక, మిగతా కులాలకు సంబంధించి వివాహాలు కుదర్చడానికి ఏమైనా ఏర్పాట్లు చేస్తున్నారా?
- లేదు. ఖచ్చితంగా ఆర్యవైశ్యులకు మాత్రమే సేవలు అందిస్తాము. భవిష్యత్తులో కూడా మాది ఇదే నిర్ణయం.
- మీ వెబ్‌సైట్ గురించి తెలియచేస్తారా?
- మా వెబ్‌సైట్ శ్రీశుభమస్తు.కాం (srisubhamasthu.com) ఆర్యవైశ్యులకు సంబంధించి ఇండియాలో ఇదొక్కటే వెబ్‌సైట్. అప్ టు డేట్ చూసుకొనే సైట్ కూడా మాదే.
- మీ భవిష్య ప్రణాళికలేంటి?
- ఇప్పటికే కరీంనగర్‌లో శుభమస్తు ఆర్యవైశ్య మ్యారేజ్‌లింక్స్ ప్రారంభించాం. అలాగే మరో రెండు మాసాల్లో వరంగల్‌లో మరో మ్యారేజ్‌లింక్స్‌ను ఏర్పాటు చేయనున్నాము. తెలంగాణా ప్రాంతంతోపాటు ఆంధ్రరాష్ట్రమంతా మా సేవలు అందించాలన్నది మా ఆశయం.








## సమ్మోహనకారి గోపిక

మలయాళీ హీరోయిన్‌లపై తెలుగు ప్రేక్షకులకు ఉన్న క్రేజ్‌ని గమనించిన నిర్మాతలు దూరదృష్టితో తమ చిత్రాల్లో మలయాళ సినీరంగంలో పాపులర్‌గా ఉన్న హీరోయిన్‌లను బుక్ చేసుకుంటున్నారు. మలయాళీ హీరోయిన్ అయిన గోపిక ఇప్పుడు మరో తెలుగు చిత్రంలో నటిస్తోంది. తెలుగు, తమిళం, మలయాళం చిత్రాల్లో నటిస్తూ త్రిభాషా నటిగా పేరు తెచ్చుకుంది. కేరళలోని త్రిచ్చూర్‌లో పుట్టిన గోపిక అసలు పేరు గర్లి. మలయాళం, తమిళం, హిందీ, ఇంగ్లీష్ భాషలు తెలిసిన గోపిక ప్లస్ టు చదువుతున్నప్పుడే సినిమాల్లో అవకాశం వచ్చింది. మొదటి సినిమా పెద్దగా సక్సెస్ కాలేదు. ఆ సమయంలో ఆమెకు ఆటోగ్రాఫ్ చిత్రంలో నటించే అవకాశం లభించింది. ఈ చిత్రం విజయవంతం కావడంతో సినిమా ఇండస్ట్రీలో ఆమె పాపులారిటీని సంపాదించుకోగలిగింది. ఇతర భాషా చిత్రాల్లో సహజంగా నటించి అభిమానుల ఆదరణను చూరగొంటోంది. గోపికకు శాస్త్రీయ నృత్యంలో కూడా ప్రావీణ్యం ఉంది. నా ఆటోగ్రాఫ్, లేతమనసులు, యువసేనలాంటి చిత్రాల్లో గోపిక నటించిన సంగతి తెలిసిందే. పెదాలపై చెరగని చిరునవ్వుతో అందానికి తగ్గ అభినయంతో అందరినీ కట్టిపడేసే అందం గోపికది. ఈ మలయాళీ ముద్దుగుమ్మ నటన ప్రేక్షకులను బాగా ఆకట్టుకోవడంతో ఆమెకు తెలుగుచిత్రాల్లో డిమాండ్ బాగా పెరిగింది. కాగా గోపిక చూడటానికి కేరళ కుట్టిగా కాక పదహారణాల తెలుగు అమ్మాయిలా కనిపిస్తుంది. తాజాగా గోపిక ఉషాకిరణ్ మూవీస్ పతాకంపై నిర్మిస్తున్న చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది. జగపతిబాబు హీరోగా నటించిన ధమ్ చిత్రానికి దర్శకత్వం వహించిన యు. రాజు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.